తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
02 జూలై 2024
పేజీలు : 08



Follow :

# కర్రలే ప్రహరీ గోడలు, రక్షణ కవచాలు



## అటవీ గ్రామాల తీరే వేరు

- ఎక్కడ చూసినా కర్రలే..
- కంచెలు, పందిళ్ల ఏర్పాటు, వంట చెరుకుకు కర్రలే..

**కాటారం/ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): అటవీ సమీప గ్రామాల ప్రజలు అడవిలో లభించే కర్రలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. తమ ఇంటి చుట్టు రక్షణగా ప్రహరీ గోడలకు బదులుగా కర్రలనే నాటుతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు కర్రలే రక్షణ కవచాలుగా నిలుస్తున్నాయి. కర్రలతో ఇంటి చుట్టూ, పంటచేల చుట్టూ కంచెలతో పాటు, ఇంటిముందు పందిళ్లు, పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకున్నారు. వంట చెరుకుకు వాడుతున్నారు. ఏ ఇంటికి వెళ్లినా కర్రలతో అలంకరించి చూడముచ్చటగా కనిపిస్తాయి. అడవుల్లో చెట్ల నరికివేతతో కొంత నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ప్రభుత్వం ఈ అటవీ గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నయంగా ఏవి ఇవ్వకపోవడంతో అనాధిగా ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.**



అటవీ గ్రామాల ప్రజలు కంచెలు, మంచెలు, పందిళ్ల ఏర్పాటుకు, వంటచెరుకు కోసం స్థానికంగా ఉన్న చెట్లపైనే ఆధారపడుతున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలు అటవీ ప్రాంతాలు లేదా వనాల సరిహద్దుల్లో ఉన్నాయి. పశువులు, ఇతరత్రా రక్షణ కోసం అక్కడ నివసించే ప్రజలు తమ ఇళు ్ల, పంటభూముల చుట్టూ కంచె ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇంటిముందు పందిళ్లు, పంటచేను కాపలాకోసం మంచెలు నిర్మించుకుంటున్నారు. వీటికి అవసరమైన గుంజలు, బడితెలు వంటి వాటి కోసం అడవులపై ఆధారపడుతున్నారు. అందుకోసం బిల్లుడు, సండ్ర, బొజ్జ (కొండ తంగేడు), నల్లమద్ది, రేల, నల్ల కొడిశ, కారెంగ, గొట్టి, దంతె వంటి చెట్లను నరుకుతున్నారు.

### నష్టమని తెలిసినా.. తప్పని పరిస్థితి..

నష్టమని తెలిసినా.. తప్పని పరిస్థితిల్లో ఆయా గ్రామాల ప్రజలు అడవులపై ఆధారపడాల్సి వస్తుంది. ప్రతి అటవీగ్రామంలో ఏటా వందల సంఖ్యలో కంచెలు, మంచెలు, పందిళ్లు ఏర్పాటుచేస్తారు. వీటి కోసం పెద్దసంఖ్యలో చెట్లను నరుకుతున్నారు. ఇది అడవుల్లో పచ్చదనానికి విఘాతంగా మారుతోంది. వనాల్లోని చెట్లు ఒక గుంజ పరిమాణానికి పెరగడానికి పదినుంచి ఇరవై ఏళ్లు పడుతుంది. సాధారణంగా కంచెలు రెండు, మూడేళ్ల వరకే నిలుస్తాయి. కొన్ని ఏడాదిలోనే దెబ్బతింటాయి. మళ్ళీ కొత్తవాటిని ఏర్పాటుచేయడానికి చెట్లను నరకాలి. ఫలితంగా ఎంతటి దట్టమైన అడవులైనా క్రమంగా క్షీణదశకు చేరుకుంటాయి. స్వాతంత్ర్యానంతరం వృద్ధిచెందిన జనాభా అవసరాలకు అనుగుణంగా పలు ప్రదేశాల్లో అటవీ విస్తీర్ణం పెరగకపోగా, తగ్గింది. మొక్కలు నాటే ప్రభుత్వ కార్యక్రమాలతో ఇప్పుడిప్పుడే అడవులు కోలుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో కంచెలు, మంచెల ఏర్పాటుకోసం ఇంకా అడవులపై ఆధారపడుతుంటే పచ్చదనం పెంచాలన్న లక్ష్యం నెరవేరడం లేదనేది సుస్పష్టమవుతుంది. వాటి స్థానంలో రాతి, కాంక్రీటు గుంజలను, వైరును కంచెల ఏర్పాటుకు వినియోగించాలి. కొంత ఖర్చుతో కూడుకున్నదైనా పర్యావరణ శ్రేయస్సు దృష్ట్యా ఈ విధానం మేలని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంటభూముల గట్లపై గచ్చకాయ, గోరింటాకు వంటి మొక్కలను పెంచుతూ జీవకంచె (బయో ఫెన్సింగ్) ఏర్పాటు చేసుకునేలా స్థానికులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఇతర ప్రత్యామ్నాయాలను అన్వేషించాలి. వంటచెరకు సేకరణ సైతం అడవులకు కనిపించని నష్టం కలిగిస్తోంది. అటవీగ్రామాల్లో చాలా వరకు వంటగ్యాస్ సదుపాయం ఉన్నా, కొంతమంది పూర్తిగా, చాలామంది పాక్షికంగా వంటచెరుకును ఉపయోగిస్తున్నారు. అడవిలో ఎండిపోయిన, పడిపోయిన చెట్లనుంచి వంటచెరుకు సేకరిస్తారు. కట్టెలను అమ్ముకుని జీవనం సాగించేవారు తమ ఆదాయం కోసం పచ్చని చెట్లను నరికి, ఎండిపోయేలా చేస్తున్నారు. చిలుకలు, గుడ్లగూబలు, వడ్రంగి పిట్టలు వంటి పక్షిజాతులు గూళ్లను ఏర్పాటు చేసుకోవడానికి ఎండిపోయిన చెట్లు ఉపయోగపడతాయి. పక్షులు వీటిపై వాలి ఆహారాన్ని వెతుక్కుంటాయి. ఎండిపోయిన చెట్లు చీమలు, చెదలు వంటి క్రిమికీటక జాతులకు ఆవాసంగా, ఆహారంగా ఉపయోగపడతాయి. ఇలా వృద్ధిచెందిన క్రిమికీటకాలను తొండలు, బల్లులు, ఉడుములు, అడవి వాలుగలు (పాంగోలిన్)వంటి సరీసృపాలు, పక్షిజాతులు ఆహారంగా తీసుకుంటాయి. ఎండిపోయినచెట్లు చివరకు మట్టిగా రూపాంతరం చెంది భూమిలో కలిసిపోతాయి. తద్వారా మృత్తిక మిగతా 2లో..

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, జూన్ 1 (జనంసాక్షి) : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలని, శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలాలవారీగా ప్రత్యేక అధికారులు ప్రభుత్వ హాస్టల్ లు, త్రాగునీరు, సానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- వరంగల్ సిపి అంబర్ కిషోర్ జా
- వరంగల్ సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం



వరంగల్ బ్యూరో, జూలై 01 (జనం సాక్షి) : కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అందరికీ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం సిపి కార్యాలయం లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ బి ఎ సి పి జితేందర్ రెడ్డి, సిసిఆర్బి ఏసిపి దేవేంద్రాజు, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చినటువంటి మూడు చట్టాలపై సిపి ఈ క్రింది విధంగా వివరించారు.

**భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్) :** భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) 163 సంవత్సరాల పాత ఐపిసి ని ప్రతిస్థాపిస్తుంది, శిక్షా చట్టంలో గణనీయమైన మార్పులను తీసుకువస్తుంది. నోటికాబడి విధానంగా సముదాయ సేవను సెక్షన్ 4 కింద పరిచయం చేస్తుంది. అయితే, చేయవలసిన సముదాయ సేవ యొక్క నిజమైన స్వభావం వివరించబడలేదు.లైంగిక నేరాలు కఠిన చర్యలను పొందుతాయి, వివాహం హామీతో ఆకర్షణను సృష్టించి కాపురం చెయ్యని వారికి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానాలు విధిస్తాయి. కొత్త చట్టం వంచనకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరిస్తుంది, రకరకాల అబద్ధపు హామీలతో సహా ఉద్యోగం, పదోన్నతి లేదా వివాహానికి సంబంధించిన అబద్ధపు హామీలు ఇవ్వడాన్ని కూడా దృష్టిలో ఉంచుతుంది. సంఘటిత నేరాలు ఇప్పుడు విస్తృతమైన చట్టపరమైన పర్యవేక్షణకు గురవుతాయి, వీటిలో కిడ్నాప్, దోపిడి, వాహన చోరీ, దందా, భూకబ్జా, కాంట్రాక్ట్ హత్య, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు మరియు మానవ, మందులు, ఆయుధాలు లేదా అక్రమ వస్తువులు లేదా సేవల వర్తకం మొదలైన నేరాలు ఉంటాయి.వ్యభిచారం లేదా మానవ దందా లేదా వంద కిడ్నాప్‌ల కోసం వ్యక్తులు లేదా సంఘటిత నేర సంఘాల సభ్యులు లేదా వాటి తరపున పనిచేసే వ్యక్తులు తీవ్రమైన శిక్షలు ఎదుర్కొంటారు. మిగతా 2లో..

# నిద్రమత్తులో అధికారగణం.. ఆపదలో కేన్ రక్షిత ప్రాంతం

**ములుగు బ్యూరో,జూలై01(జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సుమారు 43 ఎకరాల కేన్ రక్షిత ప్రాంతం ఆరు దశాబ్దాల నుండి ఏదో ఒక రకంగా ఆక్రమణకు గురవుతున్న పట్టించుకునే నాథుడే లేడు.ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఉన్న దానిని రక్షించే చర్యల్లో భాగంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అటువంటి ప్రాంతాన్ని కబ్జాకు గురైన,ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దానిని అడ్డుకునే నాథుడే లేదంటే అది అధికారుల కన్ను సన్నల్లోనే దాని విధ్వంసం జరుగుతుందని అర్థమవుతున్నది. భౌగోళికంగా మరియు జీవవైవిద్య పరంగా తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా పెట్టింది పేరు అటువంటి ములుగు జిల్లాకి తలమానికంగా రామప్పకు దగ్గరగా పాలంపేట గ్రామ శివారులో 43



ఎకరాల కేన్ ప్రాంతం 1974 లోనే రక్షిత ప్రాంతంగా గుర్తించబడినప్పటికీ స్థానిక అధికారుల అలసత్వం,నిద్రమత్తు మూలాన అక్కడ ఎలాంటి విధ్వంసకర చర్యలు జరిగిన పట్టించుకోకుండా ఉండి, దాని నాశనానికి కారణమవుతున్నారు.. గత 20 సంవత్సరాల నుండి 54 ఎకరాల నుండి ఐదు ఎకరాలకు కుచించకపోయిన కేన్ రక్షిత ప్రాంతం భూ సర్వే ఆధారంగా 43 ఎకరాలుగా 2014లో అప్పటి డిఎఫ్ఓ లింగారావు, సబ్ డిఎఫ్ఓ ఆంజనేయులు రెవెన్యూ అధికారుల సహాయంతో నిర్ణయించి కందకం తీసి పెట్టడం జరిగింది.అట్టి జీవవైవిద్య ప్రాంతాన్ని రక్షించకపోగా,నిరంతరం ఏదో రకంగా దాని విధ్వంసం జరిగే విధంగానే అధికారుల యొక్క ఆలోచనలు,పోకడలు ఉన్నాయి ఇవ్వాలా కూడా కేన్ రక్షిత ప్రాంత గర్భంలో మొత్తం తవ్వి, కందకాలు తీసి వేస్తున్న ఏ ఒక్క అధికారి దానిని గమనించపోవడం,ఆపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఇట్టి రక్షణ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్న వారిని వెంటనే గుర్తించి, వారిపై వెంటనే బయోడైవర్సిటీ ఆక్ట్ కింద క్రిమినల్ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతున్నది...

## నీతి ఆయోగ్ అంశాలను గుత్తి కోయగూడాలకు అందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు బ్యూరో, జూలై01(జనం సాక్షి):** నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను చిట్టచివర ఉన్న గుత్తి కోయగూడాలకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ లో భాగంగా సంపూర్ణత అభియాన్ జూలై 4వ తేదీ నుండి కన్నాయిగూడెం మండలం లో అమలు కోసం సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో,మెడికల్ ఆఫీసర్, సిడిపిఓ, ఏవో, డిఆర్డిఓ, డిప్యూటీ డిఆర్డిఓ నీతి ఆయోగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 16 మంది దరఖాస్తులు

**చిట్యాల జూలై 1 (జనంసాక్షి)** ప్రజావాణిలో 16 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసినట్లు ఎమ్మార్వో ఖాజా మొహియుద్దిన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ సందర్భంగా 16 మంది భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. లబ్ధిదారుల వివరాలను వారం రోజులలో పరిష్కరించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మార్వో ఖాజా మొహియూద్దీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ భాస్కర్ల రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ఈ నేరాలు నేర ప్రేరేపించడానికి లేదా ప్రత్యక్ష లేదా పరోక్ష భౌతిక లాభం కోసం నేరాలు చేయబడతాయి. జాతీయ భద్రతను బెదిరించే చర్యల విషయంలో, డి ఎం ఎస్ ఉగ్రవాద చర్యగా ఏదైనా కార్యకలాపం భారత ఐక్యత, సమగ్రత, సార్వభౌమత లేదా ఆర్థిక భద్రతను బెదిరించేలా నిశ్చయిస్తుంది. చట్టం మాబ్ లించింగ్‌కు సంబంధించిన సమస్యను కూడా పరిష్కరిస్తుంది. –భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) : 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి ఆర్ పి సి) ప్రతిస్థాపిస్తూ, భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎస్ ఎస్) ప్రొసీజరల్ చట్టంలో ముఖ్య మార్పులను పరిచయం చేస్తుంది. మొదటిసారి నేరం చేసిన వారికి గరిష్ట శిక్షను మూడవ వంతు సేవ చేసి బెయిల్ పొందే అవకాశం కల్పించడం ఇందులో జీవిత ఖైదు లేదా బహుళ నేరాల కేసుల్లో తప్పుగా ఉన్నవారికి ఈ శుభావకాశం రాదు.కనీసం ఏడు సంవత్సరాల జైలు శిక్ష పడే నేరాలకు ఫోరెన్సిక్ పరిశోధనను తప్పనిసరి చేస్తుంది, ఫోరెన్సిక్ నిపుణులు నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించడంలో పాల్గొనాలి. ఒక రాష్ట్రంలో ఫోరెన్సిక్ సదుపాయం లేకపోతే, అది మరొక రాష్ట్రంలో సదుపాయాన్ని ఉపయోగించాలి బిఎన్ఎస్ఎస్‌లో ప్రొపోసల్ చేయబడిన ముఖ్య మార్పులు విధుల సమయ గడువులు: బిల్లు వివిధ చట్టపరమైన విధులకు నిర్దిష్ట సమయ గడువులను నిర్దేశిస్తుంది.

## మావోయిస్టుల సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి..

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్

**ఏటూరు నాగారం, జులై 01(జనంసాక్షి) :** ఏజెన్సీ గ్రామీణ అటవి ప్రాంతాలలో ప్రజలు అజ్ఞాత మావోయిస్టులకు ఎవరు కూడా సహకరించవద్దంటూ మావోయిస్టుల వివరాలతో వాల్ పోస్టర్లు కరపత్రాలను. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రధాన కూడలిలలో ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ వాల్ పోస్టర్లను అంటించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్ పోస్టర్లో ఉన్న వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసు వారికి నేరుగా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమాచారం తెలియజేసిన వారికి పోస్టర్లో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అజ్ఞాతంలో



ఉన్నటువంటి మావోయిస్టులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు. ప్రజల అందరి మధ్యలో ప్రజా జీవనములోకి వచ్చి ప్రజా సమస్యలపై చట్టబద్ధంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడీ చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలని అన్నారు. ఫోన్ నెంబర్ 8712670100 ములుగు ఎస్పీ శబరీష్, 8712670104 ఏటూరు నాగారం ఏఎస్పీ, 8712670113 సిఐ అనుముల శ్రీనివాస్, 8712670090 ఎస్సై ఎస్ కే తాజుద్దీన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ



**కాటారం జూలై 1 (జనంసాక్షి) :** కాటారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో ప్రజా వాణికి భారీ స్పందన వచ్చింది మొత్తం 11 దరఖాస్తులు రాగా అందులో మేజర్ గా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సంబంధ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల ఎక్కువ విద్యుత్ శాఖ పైన ఒక దరఖాస్తు వచ్చినది అని తహసిల్దార్ నాగరాజు తెలిపారు భూ సమస్య లు మండలంలో అధికంగా ఉన్నాయని ప్రజావాణి దరఖాస్తులను బట్టి తెలుస్తుంది ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపతహసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## కర్రలే ప్రహారీ గోడలు.. రక్షణ కవచాలు..

తిరిగి పరిపుష్టం అవుతుంది. వంటచెరకు కోసం అడవులపై ఆధారపడటం వల్ల వీటన్నింటికీ అవరోధం ఏర్పడుతోంది. అడవులు అంతమవుతున్న ఇలాంటి పరిస్థితులలో పచ్చదనాన్ని పెంపొందించడంలో ఇటీవల ప్రభుత్వాల శ్రద్ధ పెరిగింది. కోట్ల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాలు విరివిగా కొనసాగిస్తుంది. అడవుల పరిరక్షణకు పాలకులు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారు. పోడు వ్యవసాయం, కలప అక్రమ రవాణాలను అరికట్టడం ద్వారా అడవుల్లో చెట్ల నరికివేత గణనీయంగా తగ్గుతూ వస్తుంది.



### ప్రోత్సాహకాలు అవసరం..

కంచెలు, పందిళ్ల ఏర్పాటు, వంటచెరకు సేకరణకు అడవులపై ఆధారపడటాన్ని ఆయా గ్రామాల ప్రజలు, అటవీశాఖ సిబ్బంది చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. అది అనాదిగా వస్తున్న అలవాటు. నరుకుతున్న చెట్లు టేకు, ఏగిస, జిట్రేగి వంటి కలపవృక్షాలు కాకపోవడం, ఆయా అవసరాల్లో వ్యాపారపరమైన అంశం పెద్దగా లేకపోవడంతో దాన్ని చిన్న విషయంగా భావిస్తున్నారు. తీవ్రమైన అటవీ నేరాలుగా వాటిని పరిగణించడంలేదు. కానీ, ఈ కార్యకలాపాలవల్ల అడవులకు పెద్ద నష్టమే కలుగుతోంది. కంచె, పందిళ్ల ఏర్పాటుకు ఉపయోగించే కలపకు, వంటచెరకుకు డబ్బురూపంలో లెక్కగడితే, వాటిని ఉపయోగించే ఒక్కోకుటుంబం సంవత్సరానికి కనీసం ఇరవైనుంచి ముప్పైవేల రూపాయలు వెచ్చించవలసి ఉంటుందని అంచనా. ప్రత్యామ్నాయ కంచె ఏర్పాట్లకు ప్రభుత్వాలు సహాయం చేయాలి. ఈ దిశగా ప్రోత్సాహకాలు అందిస్తే కొంతమేర ఫలితాలు ఉండే అవకాశాలున్నాయి. అటవీశాఖ ఆధ్వర్యంలో రక్షిత అటవీప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్, పొయ్యిలను పరిమిత సంఖ్యలోనే పంపిణీ చేస్తున్నారు. వీటిని మరింతగా పెంచి అందరూ తప్పనిసరిగా గ్యాస్ పొయ్యిలను ఉపయోగించేలా చూడాలి. పొగ కారణంగా తలెత్తే వాయుకాలుష్యం, అనారోగ్య సమస్యలపైనా ప్రజలను చైతన్యవంతులను చేయాలి. అడవులపై ఆధారపడటాన్ని వీలైనంతగా తగ్గించాలి. అప్పుడే వనాల్లో పచ్చదనం మరింతగా పాదుకుని పూర్వవైభవం కనిపిస్తుంది.

## ఘనంగా పదవి విరమణ



**భీమదేవరపల్లి, జూన్ 1(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో 'కామాటి'గా సుదీర్ఘకాలంగా పనిచేసిన మునిగంటి సమ్మయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సమ్మయ్య ఆయన సతీమణి ప్రమీలను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్ డబ్ల్యూ ఓ అమృత రావు మాట్లాడుతూ సమ్మయ్య ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ,మమేకమై నలభై సంవత్సరాలుగా సిన్సియర్ గా సేవలు అందిస్తూ అందరి మన్ననలను పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ అమృత రావు,మాజీ సర్పంచ్ కండె రమేష్,మాజీ ఉప సర్పంచ్ నల్లగోని రాజు,హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, హుస్నాబాద్ పీపుల్స్ డైరీ రిపోర్టర్ కండె చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రతివారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలి..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వానకాలం మొదలైనందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో సీజనల్ వ్యాధులు, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలుషిత నీరు, కలిషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, కామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తులకు వాంతులు, విరేచనాలు సంభవిస్తాయని, తద్వారా అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానంగా ఆరు శాఖల అధికారులు గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో నీటి కులాయిలు వద్ద నీరు నిలవడం, మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షపునీరు నిల్వలు ఉండకుండా దోమలు, ఈగలు ప్రబలకుండా ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయాలని తెలిపారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలలలో నీటి కలుషితమై డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, గ్రామస్థాయిలో డయేరియా సోకిన వ్యక్తులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, అలాగే తక్షణమే సమీపంలోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఓఆర్ఎస్, జింకు ట్యాబ్లెట్లు వినియోగం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి, వైద్య సేవలు అందించాలని, పరిస్థితి సాధారణ స్థాయికి వచ్చే వరకు నిరంతర పర్యవేక్షణ, వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నారాయణరావు, సంక్షేమ అధికారి అవంతిక, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈఓ రాజేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి..

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి 72 మంది ప్రజావాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇరవై వేల రూపాయల చెక్కు అందజేత

**మంగపేట జూలై 01(జనం సాక్షి) :** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి పెద్ద కోటిరెడ్డి- ఆదిలక్ష్మి దంపతులు అలాగే వెంకటేశ్వర రెడ్డి-ధనలక్ష్మి దంపతులు సోమవారం స్వామివారి నిత్యఅన్నదాన కార్యక్రమానికి 20 వేల రూపాయల చెక్కు ను దేవస్థానం సిబ్బంది ఆలయ రికార్డ్ అసిస్టెంట్ గోనె లక్ష్మీనారాయణ కు అందజేశారు.

## గీతకార్మికునికి గాయాలు

**చిట్యాల జులై 1 (జనంసాక్షి) :** మండలంలోని ముచినిపర్తి గ్రామానికి చెందిన మూల తిరుపతి(38) అనే గీతా కార్మికుడు ఆదివారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి కింద పడి గాయాలబారిన పడినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన తిరుపతి తన వృత్తిలో భాగంగా రోజులాగానే తాటిచెట్టు ఎక్కుతుండగా కాలు జారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో కుడికాలుకు, నడుముకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కుటుంబ సభ్యులు హన్మకొండలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయాల బారిన పడిన గీతాకార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, స్థానిక గౌడ సంఘం పెద్దలు కోరుతున్నారు.

## రేపు రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

చిట్యాల జూలై 1 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకంపై పిఎసిఎస్ ఆధ్వర్యంలో రేపు అభిప్రాయాల సేకరణ కోసం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సహకార సంఘం సీఈవో ఎం మొగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 బుధవారం 10 గంటలకు చిట్యాల రైతు వేదిక లో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరై రైతు భరోసాపై అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు.

## దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయండి

- జిల్లా స్థాయిలో కలెక్టర్ ఖాతాలో లబ్ధిదారుల నిధులు ఫ్రీజ్
- బి.ఎస్పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్

**కాటారం, జులై 1 (జనంసాక్షి) :** రాష్టం లో రెండవ విడుత దళిత బంధు పథకంలో ఎంపిక అయినా సుమారు లక్ష కు పైగా ఉన్నా లబ్ధిదారులకు నిధులను తక్షణమే విడుదల చేసి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు అన్నారు , గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిరుపేద దళిత యువతి, యువకులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో గొప్ప వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో దళిత బందు పథకం అమలుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారము లోకి వస్తే దళిత బందు యూనిట్స్ నిధులు 10 లక్షల రూపాయల నుండి 12 లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని అన్నారు , నూతనంగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన దళిత బందు లబ్ధిదారుల యూనిట్స్ కొనుగోలు నిధులు విడుదల చేసి ఇవ్వడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత యువతీ,యువకులందరి ఉపాధి కోసం, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము వారి మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు 12 లక్షల రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాల్లో ఆనందపు వెలుగులు నింపాలని బహుజన్ సమాజ్ పార్టీ పక్షాన కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ప్రభుత్వాన్ని కోరారు

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

- ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు తప్పనిసరి..
- ప్రతీ స్కూల్ బస్ ఫిట్నెస్ ఉండాలి..
- జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించే అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా టాటా మ్యాజిక్ లో ఆటోలల్లో విద్యార్థుల తరలింపుకై ప్రోత్సహించొద్దని పేర్కొన్నారు. కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే విధుల్లో చేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్, స్కూల్ బస్సు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. స్కూల్ బస్సులకు ఏలాంటి ప్రమాదాలు జరిగినా డ్రైవర్, సంబంధిత యాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కును కూడా ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఆయా ప్రైవేటు పాఠశాలల యజమానులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చుట్టూ ఇండ్లు మధ్యలో మురుగు నీటి గుంట



**కాటారం జూలై 1 (జనంసాక్షి) :** కాటారం మండలంలోని రేవుల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గంగారం ఎక్స్ రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన చుట్టూ నివాస ప్రాంతాలు ఉన్నవి వాటి మధ్యలో పెద్ద పొడుగు లాంటి నీటిగుంట ఉండటం వలన దానిలో బర్లు పందులు ఉండి బురద కూడుకొని దోమలు ఉండడం వలన చుట్టు ప్రాంతాల వారికి డెంగ్యూ వచ్చే అవకాశం.ఉంది వర్షాకాలం మొత్తం బురదగుంటలో ఇప్పటికి నీరు నిల్వ ఉండి డెంగ్యూ ప్రబలే అవకాశం ఉంది ఎంపీడీవో స్పందించి ఆ నీటి గుంటను పూర్తిగా తొలగించే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చుటకు అభ్యంతరాల స్వీకరణ

**ములుగు బ్యూరో,జూలై01(జనం సాక్షి):** రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు సమ్మక్క- సారలమ్మ ములుగు జిల్లాగా,జిల్లా పేరు మార్చుటకు అభ్యంతరాల స్వీకరణకు నోటీస్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పేరును సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా మారుస్తూ పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరిగిందని జిల్లా పేరు మార్చడం పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బుదవారం గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రామ సభల ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఆవు, ఎద్దు మృత్యువాత

**వెంకటాపూర్(రామప్ప)జూలై01(జనం సాక్షి):** వెంకటాపుర్ మండలం లోనీ మలయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వర్ల పల్లి చెందిన చెందిన రైతు అజ్మీర రాజు ఆవు విద్యుత్ షాక్ తో సోమవారం రోజున మృతి చెందింది. తెలిసిన వివరాల ప్రకారం సోమవారం మేతకు వెళ్లిన ఆవు రాకపోవడంతో ఎద్దు కొరకు తిరగడంతో విద్యుత్ షాక్ గుర్రై మృతి చెందినట్లు రాజు కుటుంబ సభ్యులు తెలిపారు . మృతి చెందిన ఆవు విలువ 80 వేల ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ ,వెటర్నరీ అధికారులు వెళ్లి పంచనామా చేసినట్లు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ జయరాజుకు ప్రశంసలు



**వరంగల్ ఈస్ట్, జూలై 01 (జనం సాక్షి)** మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కాని సే ట బుల్ గా పనిచేస్తున్న జి జయరాజు కేర ళలోని కన్నూర్ సైకిల్ అసోసియేషన్ వారు ఆన్లైన్ సైకిల్ పోటీలు నిర్వహించగా ( సమ్మర్ సైకిల్ చాలెంజ్ 40 రోజులలో 1000 కిలోమీటర్లు) పోటీలు నిర్వహిం చారు. అట్టి ఛాలెంజ్ని జయరాజు పూర్తి చే యగా అతనికి మెడల్ తో పాటు ప్రశంసా పత్రం కూడా పంపించడం జరిగింది., అట్టి ప్రశంసా పత్రమును మడికొండ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రతాప్, ఎస్సై దివ్య మేడం చేతుల మీదుగా సోమవారం స్వీకరించినది.

## వైభవంగా బొడ్రాయి శంకుస్థాపన

### తెప్పల దేవేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి విగ్రహ దాతలు

### భారీ ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు వారి బంధువుల



**కాటారం జూలై 1 జనం సాక్షి** కాటారం మండలం రేగుల గూడెం గ్రామప ంచా యతీ పరిధిలో బూడిది పల్లి గ్రామంలో బొడ్రాయి శంకు స్థాపన జరిగింది భారీ ఎత్తు న ప్రజలు వారి బం ధువులు పాల్గొన్నారు ఈ కార్యక్ర మ ంలో కుటుంబ పడుచులు దగ్గర బంధువులు ఆత్మీయత అనురాగాలు పంచుకున్నారు కార్యక్రమంలో కుంకుమ అర్చన పూజ వేద పండితుల మధ్య భారీగా జరిగినది హెూమ గుండాలు ఏర్పాటుచేసి నవరత్న పూజలు చేశారు వేద పండితులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు బొడ్రాయి శంకుస్థాపనకు అవసరమైన దేవతల విగ్రహాలను స్థానిక తెప్పల దేవేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరులు విగ్రహాన్ని సొంత ఖర్చులతో తెప్పించారు గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం రేపు ఎల్లుండి గ్రామంలో కులదేవతల ఊరేగింపు ఉంటుంది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు గ్రామం అంతా ఆనందంతో చుట్టాల బంధువులతో పోయింది

## ఐటీ శాఖ మంత్రిని కలిసిన

### నిడిగొండ నరేష్ కుమార్



**బచ్చన్నపేట జూలై 1( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీ ధర్ బాబును ఆయన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసి చిన్న మధ్యతరహా పరిశ్రమ లకు కొంత అనువైన స్థలాన్ని కేటాయిం చాలనీ దాంతోపాటు వాటి అభివృద్ధికి తోడ్ప టుని అందించాలని కోరడం జరిగిందని అం దుకు మంత్రి సానుకూలంగా స్పంది ంచా రని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ అన్నారు . మంత్రితో పలు సామాజిక అభివృద్ధి అంశాలపై చర్చించడం జరగడం తోపాటు వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవ అంశాలపై చర్చించడం జరిగిందని నరేష్ కుమార్ అన్నారు . ఆయన తోపాటు పాటు సినీ నిర్మాత వ్యాపారవేత్త బండ్ల గణేష్ ఉన్నారు.

## చెరుపల్లిలో వైద్య శిబిరం



**మంగపేట జూలై 01(జనంసాక్షి)**మండలంలోని చెరుపల్లి గ్రామంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారిణి వైశాలి ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్టీ, ఎస్సీ కాలనీలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, వ్యక్తిగత శుభ్రత అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి.జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు చంద్రవాణి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రైతు బంధు (రైతు భరోసా) పై రైతుల అభిప్రాయ సేకరణ



**వరంగల్ ఈస్ట్, జూలై 01 (జనం సాక్షి)** వరం గల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ పిఎసిఎస్ భవనంలో సోమవారం అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి సి ఓ సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సుమారు 200 మంది రైతులు సమా వేశానికి రాగా వారి నుంచి రైతుబంధు (రైతు భరోసా) పై అభిప్రాయాలని సేకరించారు. ఈ సం దర్భంగా ముందుగా రాష్ట్ర ప్రభు త్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేయడమే కాకుండా తీర్మానం చేశారు. అదేవిధంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ము ఖ్యంగా రైతు బందును 5ఎకరాల వరకు ఇవ్వాలని అలాగే మరి కొంతమంది 5నుంచి 10ఎకరాలు, 5 నుంచి 15 ఎకరాలు ఇవ్వా లని తమ అభిప్రాయాలను వెల్లడిం చారు. అంతేకాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా కల్పించాలని కోరారు. అంతేకా కు ండా రైతుల పేరా భూమి ఉన్నా కూడా వారి పేర పట్టలేకపోవడంతో రైతు బంధు లాంటి రైతు బీమా లాంటి పద ?కాలకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడి ందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పేరన్న భూమిని వాళ్ళ పేర్నే పట్టా చేసి ఇవ్వడం వల్ల మేలు జరుగుతు ందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు, ఇన్కమ్ టాక్స్ చెల్లించేవారికి రైతు భరోసా రైతు బీమా పథకాల ను వర్తింప చేయొద్దని కొందరు రైతులు తమ అభిప్రాయాన్ని తెలి పారు. ఎవరైతే రైతు భూమి సాగు చేస్తున్నారు అతనికే రైతు భరో సా అందేలా చూడాలని తెలిపారు. ఈ సమా వేశంలో ఏవో విజ్ఞాన్, జ్యోతి, ఏ ఈ ఓ సత్య ప్రకాష్, చంద్రకాంత్ తో పాటు వైస్చైర్మన్, డైరెక్టర్లు సోల్తి భూమాత, బండి బాబురావు, తోటకూరి నరసయ్య, జూలూరు శ్రవణ్, బిల్లా హరిందర్, గద్ద కొమరయ్య, పసునూరి బిక్షపతి, దొంతి వేమన రెడ్డి, ముప్పా సతీష్, పిన్నింటి రాజేశ్వరరావు, ఆవునూరి కుమా రస్వామి, రైతుల పాల్గొన్నారు.

## కామ్రేడ్ విశ్వనాథం కు విప్లవ జోహార్లు



**బయ్యారం,జూలై 01(జనంసాక్షి):** విప్లవో ద్య మానికి అంకితమై కామ్రేడ్ వెల్లి విశ్వనాథం పనిచేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహ బూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అన్నారు. బయ్యారంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో గుం డెపోటుతో కామ్రేడ్ ఎల్ విశ్వనాథం చిత్ర పటానికి పూలతో నివాళులర్పించడం జరిగిం ది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మా ట్లాడుతూ...కామ్రేడ్ ఎల్ విశ్వ నాథం సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా విప్ల వోద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించాలని,రొంపేడ్,ఇల్లందు, 21ఏరి యాలో సిపిఐ గుండాయిజానికి,అరాచకానికి వ్యతిరేకంగా గుండె ధైర్యంతో పార్టీ తరపున నిలబడ్డాడని, ఒక నిరుపేద దళిత సామాజిక నేపథ్యం నుండి వచ్చి, తన చివరి శ్వాస వరకు పార్టీ రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని, విప్లవ కార్యకర్తగా, నాయకుడిగానే కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా, రొంపేడు ఉప సర్పంచ్ గా నీతిగా, నిస్వార్థంగా, చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేసిన త్యాగశీలి కామ్రేడ్ ఎల్ విశ్వనాథం అని వారు కీర్తించారు. నాడు ప్రతిఘటన ఉద్యమ నాయకులైన భాస్కరన్న, ఎల్లన్న శిష్యుడుగా కొనసాగాడని, నిత్యనిర్బంధంలో కూడా పార్టీలో గుండె ధైర్యంతో పని చేశాడని, పార్టీ అవసరాల కోసం ఇల్లందు, కొత్తగూడెం వెళ్ళి పార్టీ కోసం పని చేశాడని వారు కొనియాడారు. తను అనారోగ్యంతో ఉన్న ఏనాడు తన కర్తవ్యాన్ని విస్మరించలేదని, తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమానికి అంకితమై చేశాడని, ఆయన మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని, అతని మరణానికి సంతాపా న్ని,వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో pow జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం,pdsu రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ సీనియర్ నాయకులు బి రెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వ రరావు, జరిపోతుల బుచ్చయ్య, ఏనుగుల మురళి, నడికొండ మహేష్,పొన్నం రమేష్, కస్నబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం



**వరంగల్ ఈస్ట్, జూలై 01 (జనం సాక్షి)** వరంగల్ నగరంలో కిల వరంగల్ పిఎసిఎస్ భవనంలో సోమవారం రైతులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం కు చెందిన వారు పలువురు రైతులను ఘనంగా సత్కరించారు దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులను సత్కరించడం తమ అదృష్టంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ కేడాల జనార్ధన్ తోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం బాధ్యులు రాజారాం, ప్రసాదరావు, జారతి పద్మ, జారతి సత్యా నంద్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యుల దినోత్సవం

**ఖానాపూర్ జూలై 01 (జనంసాక్షి)**వాసవి క్లబ్ వనితా ఖానాపూర్ ఆధ్వర్యంలో వై ద్యు ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక వైద్యులు డాక్టర్ నితీష్ రాజా, డాక్టర్ దినే ష్, డాక్టర్ సౌజన్యలను శాలువాలతో సత్క రించి, జ్ఞాపకాలను అందజేశారు. వనిత క్లబ్ ఖానాపూర్ అధ్యక్షురాలు మానస అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మహాజన్ జితేందర్, సభ్యులు స్రవంతి, వరలక్ష్మి, భూ మయ్య,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనకు పాటుపడాలి

**చిన్న పిల్లలతో పని చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు**

**బాల కార్మికులు కనిపిస్తే టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :**బా లకార్మిక వ్యవస్థ నిర్మూ ళనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, చిన్న పిల్లలతో పని చేయిస్తే క్రిమినల్ కేసులు న మోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీ సు కార్యాలయంలో వివిధ విభాగాల అధిక ారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ సంబంధించిన గోడ పత్రికలను ఎస్పీ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ జూలై 1 నుండి 31వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ పరిధిలో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ముస్కాన్- ఎక్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాల కార్మికులు, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తున్న పిల్లలు, వదిలివేయబడిన పిల్లలు, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే, అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతు ందన్నా రు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవ ంతం గా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిం చారు. బాలల హక్కుల సంరక్షణ ద్వా రానే సంపూర్ణ మానవ అభివృద్ది సా ధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొం దించుకుని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముష్కాన్ పోలీసు నోడల్ ఆఫీసర్, డిఎస్పీ నారాయణ నాయక్, సిడబ్ల్యుసి చైర్మన్ దామోదర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, ఇన్స్పెక్టర్లు రవీందర్, రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, భూపాలపల్లి, కాటారం ఆపరేషన్ మస్కాన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులు జవాబుదారీగా ఉండాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**పోలీసులు ప్రజలకు జవాబు దారీగా వ్యవహరించాలని జయశంకర్ భూ పాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 19 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు, తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి, సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సంబధిత పోలిసు అధికారులను ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**జనగామ బ్యూరో, జూలై 01, (జనం సాక్షి)** ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పని సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరి ంచుకొని ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తు లను తక్షణమే పరిష్కరిస్తూ మరి కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారిచేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పునర్జన్మ నిచ్చే దేవుడే వైద్యుడు

**అమ్మ మనకు జన్మనిస్తే పునర్జన్మ నిచ్చే దేవుడే వైద్యుడు**

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**






**భైంసా జూలై 01 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా,వైద్యరంగంలో ప్రపంచంలోనే మన దేశం తన కంటూ ప్రత్యేక సాధించిందని,వైద్య వృత్తిని ఎంచుకొని సేవ చేస్తున్న వైద్యుల సేవలు అమోఘమని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నా రు. డాక్టర్స్ డే ను పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. మానవ జీవితంలో కని పించే ప్రత్యక్ష దైవంగా వైద్యులు అని చెబుతాము అలాంటి వైద్యులకు ప్రత్యక్షంగా సత్కరించు కోవడానికి భారతదేశంలో జులై ఒకటవ తారీఖున వైద్యుల దినోత్సవం జరుపుకు ంటారు.ఆరోగ్యం బాగా లేనప్పుడు డాక్టర్ పైనే నమ్మకంతో ప్రజలు ఆసుపత్రికి వస్తారని అందుకే మన పూర్వీకులు వైద్యో నారాయణో హరి అన్నారన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ఎందరో ప్రజల ప్రాణాలు కాపాడి, కొందరు వైద్యులు సైతం ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ప్రాణాలకు తెగించి కరోనా కాలంలో సేవలు అందించిన వైద్యుల సేవలను ఆయన గుర్తు చేశారు. కరోనా వ్యాక్సిన్ ను కనుగొని మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల కోసం తమ కుటుంబాలకు సమయం వెచ్చించకుండా సేవ చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలి పారు. వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాలనిఆయన ఆకాంక్షించారు.

# భైంసాలో ఘనంగా బ్యాంక్ డే



**భైంసా జూలై 01 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణం లోని ఎస్ బి ఐ బ్యాంక్ లో సోమవారం ఘనంగా బ్యాంకు డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రవిశంకర్ సీనియర్ ఖాతాదారులకు ఘనంగా సన్మానించి మాట్లాడుతూ ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు .బ్యాంకు డే సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్ లను పంచిపెట్టారు.

# కరీమాబాద్ హై స్కూల్ లో వరంగల్ షీటిమ్ అవగాహనా సదస్సు



**వరంగల్ ఈస్ట్, జూలై 01( జనం సాక్షి)** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు అవగాహన పెంచుకొని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ -ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కంచి. విద్యాసాగర్ అన్నారు.కరీమాబాద్ గవర్నమెంట్ హై స్కూల్ లో దాదాపు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైన ప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. మహిళలుకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరిమాబాద్ గౌట్ హై స్కూల్ ఇంచార్జి హెడమాస్టర్ మురళి మరియు కొంత మంది ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ నుండి ఎస్ ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, కానిస్టేబుల్ వంశీకృష్ణ తదితరులు హాజరైనారు

# ఆబాద్ లయన్స్ క్లబ్ కు అవార్డులు

**జనగామ బ్యూరో, జూలై 1, (జనం సాక్షి)** లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ జిల్లా లో గల 8 రీజియన్ లలో బెస్ట్ రీజియన్ చైర్మన్గా జనగామ ఆబాద్ క్లబ్ కు చెందిన లయన్ కదిరె రాజశేఖర్ రెడ్డికి అవార్డు లభించింది. వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో జరిగిన జిల్లా అవార్డ్స్ నైట్ సభకు జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హెచ్ రాజిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి అవార్డు ప్రదానం చేశారు. 2007 లో లయన్స్ సంస్థలో చేరిన రాజశేఖర్ రెడ్డి 2013 -14 లో జనగామ ఆబాద్ క్లబ్ అధ్యక్షునిగా సేవ చేశారు. అనంతరం 2022 -23లో జోన్ చైర్మన్ గా పనిచేసే అప్పటి జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు చే ప్రశంసలు అందుకున్నారు, ప్రస్తుతం జిల్లాలో రీజియన్ చైర్మన్ గా ప్రథమ స్థానంలో నిలిచారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు జిల్లాలో గల 90 క్లబ్ లలో సెకండ్ బెస్ట్ అవార్డు నందుకున్నారు. అన్న ప్రసాద వితరణ, మెంబెర్షిప్ గ్రోత్ లో ప్రత్యేక అవర్డు లందు కోగా ఈ క్లబ్ కు చెందిన గ్లోబల్ యాక్షన్ టీం సర్వీస్ విభాగం నాయకుడు వి. ప్రసాద్ రావు, గ్లోబల్ యాక్షన్ టీం విస్తరణ విభాగం నాయకుడు ఏ. బిక్షపతి, ఇంకా ఈ క్లబ్ కోశాధికారి ప్రవీణ్, జిల్లా చైర్మన్లు పబ్బ చంద్రశేఖర్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, పులుగం సురేశ్ లు కమిటెడ్ లీడర్ అవార్డు లందుకున్నారు. అవార్డులు సాధించిన నాయకులను క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, నూతన అద్యక్షుడు డా. పి. నాగేశ్వర రావు, ఇతర సభ్యులు అభినందించారు.

# వైద్యులు కనిపించే దేవుళ్ళు

## ఎంపిటీసీ పద్మ నరేందర్



**చిట్యాల జూలై 1 (జనంసాక్షి)** కనిపించని దైవాన్ని నిత్యం పూజిస్తే, కనిపించే వైద్యులు దేవుళ్లు అని చిట్యాల ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్ అన్నారు. ఈమేరకు సోమవారం జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఆధ్వర్యంలో వైద్యులు హాస్పిటల్ సూపర్డెంట్ జీడి తిరుపతి, అనస్తిసియా శ్రీకాంత్, గైనకాలజిస్ట్ విద్య, డ్యూటీ డాక్టర్ అఖిల్ లను పుష్పగుచ్చం అందజేసే ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిపించని దైవాన్ని నిత్యం పూజిస్తే, కనిపించే దేవుళ్ళు అయిన వైద్యులను నిరంతరం కాపాడుకోవాలని, మారుమూల ప్రాంతం నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్కూరి నరేందర్, హెడ్ సిస్టర్ విజయ కుమారి ,ఫార్మసిస్ట్ నళిని, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



**మహాదేవపూర్ జూలై 1 (జనంసాక్షి)** సోమవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన 51 దరఖాస్తులను తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రజావాణి దరఖాస్తులను తీసుకొని ప్రతి ఒక్కరు రసీదు పొందే విధంగా కౌంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్ సిబ్బంది సౌభాగ్యవతి రాజబాబు పాల్గొన్నారు.

# వాహనాలకు అడ్డగా మారిన క్రీడా ప్రాంగణం




**ఖానాపూర్ జూలై 01 (జనంసాక్షి)**నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఇదివరకే తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణంగా రూపుదిద్దింది. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ క్రీడా ప్రాంగణం ప్రస్తుతం ప్రైవేటు ట్రావెల్స్ కు అడ్డగా మారింది. వేకువ జామున లేచి వాకింగ్, జాగింగ్ లకు వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, రోడ్డు పొడవునా నడవవలసి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించి ఈ విషయంపై అడిగినప్పటికీ ప్రయోజనం లేకపోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్రీడా ప్రాంగణంగా రూపుదిద్దడంతో తాము కళాశాల మైదానం గేటుకు తాళం వేయలేకపోతున్నాం అంటున్నారు కళాశాల సిబ్బంది. ఉదయం పూట, సాయంకాల సమయంలో ఆరోగ్య రీత్యా వాకింగ్ చేసుకునే వారికి సౌకర్యం కోసం ఈ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ప్రైవేటు వాహనాలకు అడ్డగా మారిందే తప్ప ప్రజలకు ఉపయోగకరంగా లేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించి క్రీడా ప్రాంగణంలో ప్రైవేటు వాహనాలను నిలపకుండా చూసి, మైదానాన్ని వాకింగ్ కు అనుకూలంగా ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# బాసర గోదావరి కి జలకళ

## తెరుచుకున్న బాబ్లీ ప్రాజెక్టు గేట్లు



**భైంసా జూలై 01 జనం సాక్షి** నిర్మల్ ,జిల్లాభైంసా : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతం మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. సోమవారం ఉదయం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో గేట్లను ఎత్తివేశారు. జులై ఒకటో తేదీ నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి ఉంటాయని ఎస్సారెస్పీ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ప్రాజెక్టు 14 గేట్లను వరుస క్రమంలో సాయంత్రం వరకు ఎత్తుతామని అన్నారు. దీంతో గేట్ల విడుదలతో ఎగువన ఉన్న 0.2 టీఎంసీల నీళ్లు దిగువకు ప్రవహిస్తుందన్నారు. మహారాష్ట్ర తెలంగాణ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాలు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఏడాది జూలై 1న గేట్లు ఎత్తడం ఆనవాయితీగా వస్తుంది. మహారాష్ట్రలో బాబ్లిగేట్లు ఎత్తడం వలన శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు రానుంది. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ గుప్తా, సిడబ్ల్యూసి ఈఈ వెంకటేశ్వర్లు, ఈఈ చక్రపాణి, నాందేడ్ ఈఈ బాన్సద్, ఏఈఈ వంశీ, ఎన్డీఈ సతీష్ లు ఉన్నారు.

# మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత

## భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్





**భైంసా జూలై 01 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాల్సిన అవసరం ఉందని భైంసా ఎంపిపి ఎం. ఎ.రజాక్ అన్నారు. సోమవారం మిర్జాపూర్ సమీపంలో పోలీస్ బెటాలియన్ క్యాంప్ ఆఫీస్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో, పంట పొలాల్లో మొక్కలు నాటి భావితరాల కోసం పాటుపడాలన్నారు. వృక్ష సంపదను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో డి ఎల్ పి వో మొజాం, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎస్ ఐ శ్రీనివాస్, ఏపీ ఓ శివలింగం, ఉపాధి హామీ టి ఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు బ్యూరో,జూలై01(జనం సాక్షి):**-ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (29 ), కోర్టు కేసుకు సంబంధించినవి(5), ఉద్యోగాల కొరకు (6) ఇతర శాఖలకు సంబంధించినవి ( 23 ) మొత్తం (63) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు .ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని, అర్జిదారులు కార్యాలయాలకు తరుచుగా రాకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని అర్జీలను వెంటనే కలెక్టర్ పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి,డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి,డిడబ్ల్యూఓ స్వర్ణలత లీనినా,ఎల్డిఎం రాజ్ కుమార్, సిపిఓ ప్రకాష్,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సన్మానం



చిట్యాల జులై 1 (జనంసాక్షి) జిల్లాస్థాయి బాల్ బ్యాట్మెంట్ టోర్నమెంట్లో నైన్పాక క్రీడాకారులు ప్రథమ బహుమతి పొందగా సోమవారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. మొగుళ్లపల్లి మండలం లోని వేములపల్లి గ్రామంలో గుత్తికొండ లక్ష్మీ భర్త ఓదేలు స్మారకార్థం జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంట్ టోర్నమెంట్ నిర్వహించగా నైన్ పాక గ్రామ క్రీడాకారులు ప్రథమ బహుమతి గెలుపొందారు. క్రీడాకారులు గూట్ల తిరుపతి, నక్క రవి, అందుగుల రాజు ,మోహన్ ,వెంకటేష్, శ్రీధర్, సిరాజ్, రంజాన్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## ప్రకృతి పునరుజ్జీవనానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్.





**డోర్నకల్/కురవి, జూలై 1,జనంసాక్షి న్యూస్:** మహబూబాబాద్ జిల్లాకురవి మండల కేంద్ర ములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్ర మానికి ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్,జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్ మాట్లాడుతూ ప్రకృతి పునరుజ్జీవనానికి మొక్కలు నాటాలని అన్నారు.భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ బాధ్యత గా మొక్కలు నాటడమే కాకుండా, నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శాంతకుమారి, ఎంపీడీఓ వీరబాబు,తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,ఎంపీవో విజయలక్ష్మి,ఏపీవో యాకాం బరం ,పీహెచ్సి వైద్యురాలు విరాజిత,ఈఓ దివాకర్ ప్రజా ప్రతినిధులు అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి అప్పయ్య కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్స్



**ములుగు బ్యూరో,జూలై01(జనం సాక్షి):-** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని,కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,కార్యాలయ సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య చే కేక్ కటింగ్ చేపించడం జరిగింది.అనంతరము జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్స్ మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యాధికారులు,ఆర్బిఎస్కె వైద్యాధికారులచే వైద్య సిబ్బందిచే సమావేశము డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇందులో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు,డాక్టర్ అప్పయ్య గారి చేతుల మీదుగా సన్మానం చేస్తూ శాలువాతో మరియు షీల్డుతో బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఇందులో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్,డాక్టర్ గౌతమ్ విశ్వ వైద్యాధికారి కొడిశాల,డాక్టర్ రంజిత్ వైద్యాధికారి కాటాపూర్,ఆర్బిఎస్కె వైద్యాధికారి డాక్టర్ శ్రీలత,ఆర్బిఎస్కె వైద్యాధికారి డాక్టర్ విజయ్,ఎంసిహెచ్ వైద్యాధికారి డాక్టర్ గిరి,పిడిఎంఒ డాక్టర్ లోకప్రియ, ఆర్బీఎస్కె వైద్యాధికారి డాక్టర్ నవీన్ ని సన్మానించడం జరిగింది.ఈనాటి డాక్టర్స్ డే ను ఉద్దేశించి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరము నేషనల్ డాక్టర్స్ డే యొక్క థీమ్ వైద్యం చేతిలో సంరక్షణ హృదయాలు అని, తెలియజేయడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా వైద్యులకు భగవంతుని తర్వాత స్థానాన్ని ఇస్తారని ,భగవంతుడు ప్రాణమిస్తే,ఆ ప్రాణాన్ని కాపాడేది వైద్యులని తెలియజేశారు.వైద్య వృత్తి చాలా ఉన్నతమైన వృత్తి అని, వీరు రోగులను సరైన విధానాలతో నిర్ధారించడానికి మరియు చికిత్స చేయడానికి సమగ్ర జ్ఞానం మరియు కలిగి ఉండాలని తెలిపారు.ఒక వైద్యుడు కావాలంటే ఎంతో కష్టపడి చదువుకొని,ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తను సమపాధించిన జ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండవలసిందిగా కోరారు.ములుగు జిల్లా గిరిజన జిల్లా అని ఇలాంటి వారి పట్ల వైద్యులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్,ఆర్బిఎస్కె వైద్యాధికారులు,కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సూపరింటెండెంట్ విజయ భాస్కర్,గణేష్, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్రావు,డిపి ఏమో సాంబయ్య, సంపత్,భాస్కర్,సాంబయ్య, మొదలగు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టలకు వద్దు సాగుకే ముద్దు

## రైతు భరోస పై రైతుల అభిప్రాయాలు సేకరణ





**డోర్నకల్/కురవి, జూలై 1, జనంసాక్షి న్యూస్:** కురవి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆంధ్ర బ్యాంక్ రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ కురవి, సొసైటీ అధ్యక్షుడు దొడ్డ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం కొరకు రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ ఆ పథకాల ద్వారా కొన్ని విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు భరోసా పేరుతో ఎకరానికి 15000 రైతులకు పెట్టుబడి సాయం చేస్తామని హామీలు ఇవ్వడంతో అసలు రైతు భరోసా ఎవరు ఎవరికి ఇయ్యాలి, నిజమైన అర్హులు ఎవరు! అనే దానిపై రైతు భరోసా పథకం పై రైతులు అభిప్రాయ సేకరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములు ,వ్యవసాయానికి పనికిరాని భూములకు రైతుబంధు ఇవ్వకూ దదన్నారు. కొందరు 5 ఎకరాల లోపు, మరికొందరు 10 ఎకరాల లోపు ముఖ్యంగా సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని రైతుల అభిప్రాయం తెలిపారు.ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానించిన ములుగు లయన్స్ క్లబ్

**ములుగు బ్యూరో,జూన్01(జనం సాక్షి):-**సోమవారం రోజున అంతర్జాతీయ డాక్టర్ డే సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్,డాక్టర్ మహబూబ్ పాషా ఆయుష్ డాక్టర్లను ములుగు లయన్స్ క్లబ్ ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా డాక్టర్ చీర్ల శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ మాటాడుతూ ఈరోజు ములుగు లయన్స్ క్లబ్ మా హాస్పిటల్ నందు మమ్ములను సన్మానించడం చాలా అభినందనీయమని లయన్స్ క్లబ్ వారు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరార్థం ఆదుకు ంటుందని అన్నారు.ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మెరుగు రమేష్ మాట్లాడుతూ డాక్టర్ల వారిని ఈరోజు సన్మానించడం మా యొక్క అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ములుగు సెక్రటరీ లయన్స్ చుంచు రమేష్,కోశాధికారి సాని కొమ్ము నరెడ్ల భాస్కర్ వెంకటాపూర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, జూలై 01 (జనం సాక్షి)** సమస్యల పరిష్కారం కోసం ప్రజా వాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశిం చారు .హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ప్రజావాణికార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించిన కలెక్టర్ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి 165 ఫిర్యాదులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**వరంగల్ బ్యూరో, జూలై 01 (జనం సాక్షి)** పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని, పదవీవిరమణ చేస్తున్న ఎస్. ఐలు వెంకటేశ్వర్లు, రవి, యాదగిరి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, ప్రభాకర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ సురేష్కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్, ఆర్.ఐలు శ్రీధర్,చంద్రశేకర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్కుమార్తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర ప్రధాన

## కార్యదర్శిగా వాసం సురేష్



**వరంగల్ ఈస్ట్, జూలై 01 (జనం** సాక్షివరంగల్ ఓసిటి లో జరిగిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ సర్పంచ్ వాసం సురేష్ ని నియమించిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ . కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఇన్చార్జి డాక్టర్ లయన్ పద్మజా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆవునూరి సతీష్ , వరంగల్ తూర్పు నియోజకవర్గం నూనె రవి మహిళా నాయకురాలు సాగరిక రజిత శ్రీలత శృతి తదితరులు పాల్గొన్నారు ఈ పదవి రావడానికి కృషి చేసిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు అందరికీ వాసం సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు

## అనారోగ్య బాధతో ఆత్మహత్య చేసుకున్న మహిళా

**కడెం: జులై 1( జనం సాక్షి)** కడుపునొప్పి,అనారోగ్య బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన కడెం మండలంలోని నవాబ్ పేట్ గ్రామంలో చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళ్తే కడెం ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. మేడి కావ్య(29) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది కావ్య గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో మరియు అనారోగ్యంతో బాధపడుతు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవ్వడంతో మాస్తాపనికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం దాదాపు 3:30 కి ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి తల్లితండ్రులు లేరు.. ఒక్క కొడుకు, కూతురు.మృతురాలి చిన్నమ్మ మండి మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై కేసు నమోదు చసుకుని దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నాడు.

## తప్పుడు పత్రాలతో అక్రమంగా పట్టా,ఆపై అమ్మకం

## నాకు న్యాయం చేయండి,పోరెడ్డి ఎలెందర్ రెడ్డి



**లింగాల ఘనపురం, జూలై01(జనంసాక్షి):-**లింగాల ఘనపురం మండల కేంద్రంలో గల భూమిని కబ్జా చేసి అమ్మిన వైనం నెలకొంది... వివరాలలోకి వెళితే లింగాల ఘనపురంలోని సర్వే నెంబర్ 798/ %B, 756A+B,889/D% లో గల ఎకరం 1.05 గుంటల వ్యవసాయ భూమిని పోరెడ్డి భూపాల్ రెడ్డి తప్పుడు ఆధారాలతో పట్టా చేసుకొని ఆ భూమిని అమ్మడం జరిగింది అని పోరెడ్డి ఎలెందర్ రెడ్డి లింగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఎలెందర్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిగారి పేరుమీద ఉన్న 1.05 గుంటల భూమిని భూపాల్ రెడ్డి అక్రమంగా 2019 లో ఆర్ ఐ సహకారంతో తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు అని,అంతేకాకుండా ఆ భూమిని వేరే వారికి కూడా అమ్మడని అన్నాడు. ఇట్టి విషయాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకొని పోయిన సరైన న్యాయం జరుగుతలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు




**పాలకుర్తి, జులై 01 (జనంసాక్షి)** జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యములో ఘనంగా డాక్టర్స్ డేను నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లయన్ మంద బుచ్చి రెడ్డి, డాక్టర్ భూక్య రవి రాథోడ్, డాక్టర్ ఆవిరినేని అపర్ణ, డాక్టర్ సంజయ్, మహేందర్ లను సన్మానించారు. అనంతరం మాచర్ల పుల్లయ్య అధ్యక్షతన డాక్టర్ బి సి రాయ్ జన్మదినం సందర్భంగా డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా సన్మానాలు బాధ్యతలను పెంచాయని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బజ్జురి వేణుగోపాల్,చార్టార్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు, పల్లెపాటి జైపాల్ రావు ,క్లబ్ కార్యదర్శి చిదురాల మహేందర్ , కోశాధికారి పబ్బ సంతోష్ ,పన్నీరు సారంగపాణి, నంగునూరి రవీందర్, దేవసాని కృపాకర్, గజ్జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ సారి రక్తదానం చేసిన తాడూరి పార్థసారథి



**ఏటూరునాగారం,జులై 01(జనంసాక్షి).** 13వ సారి రక్తదానం చేసిన తాడూరి పార్థసారథి.బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్, యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యుడు ఏటూరు నాగారంకు చెందిన వరంగల్లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న తాడూరి పార్థసారథి ఈరోజు తన కూతురు తాడూరి అక్షర పుట్టినరోజు సందర్భంగా హన్మకొండలోని రెడ్ క్రాస్ తలసే మియా బ్లడ్ సెంటర్లో 13వ సారి రక్తదానం చేయడం జరిగింది. తమ ఇంట్లో ఎవరి పుట్టినరోజు అయినా, ఏదైనా శుభకార్యం ఉన్న ఆ రోజులలో రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తున్న తాడూరి పార్థసారథి గారిని రక్త దానం చేసిన సందర్భంగా పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నెరాజు, బొట్టు కమలాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెలసుమన్, మునిగాల రాము అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్, యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యుడు ఏటూరునాగారం కు చెందిన వరంగల్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న తాడూరి పార్థసారథి ఈరోజు తన కూతురు తాడూరి అక్షర పుట్టినరోజు సందర్భంగా హన్మకొండలోని రెడ్ క్రాస్ తలసేమియా బ్లడ్ సెంటర్లో 13వ సారి రక్తదానం చేయడం జరిగింది. తమ ఇంట్లో ఎవరి పుట్టినరోజు అయినా, ఏదైనా శుభకార్యం ఉన్న ఆ రోజులలో రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తున్న తాడూరి పార్థసారథి ని రక్తదానం చేసిన సందర్భంగా పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నెరాజు, బొట్టు కమలాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, మునిగాల రాము అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డాక్టర్స్ డే సందర్బంగా కేక్ కట్ చేసిన జిల్లా వైద్యాధికారి

### డాక్టర్ అలెం అప్పయ్య



**ములుగు ప్రతినిధి,జులై 01(జనంసాక్షి).** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ,కార్యాలయ సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డిఎంఎచ్ఓ డాక్టర్ అప్పయ్య చే కేక్ కటింగ్ చేపించడం జరిగింది.అనంతరము జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్స్ మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల చే వైద్య సిబ్బందిచే సమావేశము డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు,డాక్టర్ అప్పయ్య చేతుల మీదుగా సన్మానం చేస్తూ శాలువాతో మరియు షీల్డ్తో బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఇందులో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డాక్టర్ గౌతమ్ విశ్వ వైద్యాధికారి కొడిశాల, డాక్టర్ రంజిత్ వైద్యాధికారి కాటాపూర్, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ శ్రీలత, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ విజయ్, ఎం సి హెచ్ వైద్యాధికారి డాక్టర్ గిరి, పిడిఎంఓ డాక్టర్ లోకప్రియ, ఆర్బీఎస్కే వైద్యాధికారి డాక్టర్ నవీన్ ని సన్మానించడం జరిగింది.డాక్టర్స్ డే ను ఉద్దేశించి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరము నేషనల్ డాక్టర్స్ డే యొక్క థీమ్ వైద్యం చేతిలో సంరక్షణ హృదయాలు అని, తెలియజేయడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా వైద్యులకు భగవంతుని తర్వాత స్థానాన్ని ఇస్తారని, భగవంతుడు ప్రాణమిస్తే,ఆ ప్రాణాన్ని కాపాడేది వైద్యులని తెలియజేశారు.వైద్య వృత్తి చాలా ఉన్నతమైన వృత్తి అని, వీరు రోగులను సరైన విధానాలతో నిర్ధారించడానికి మరియు చికిత్స చేయడానికి సమగ్ర జ్ఞానం మరియు కలిగి ఉండాలని తెలిపారు.ఒక వైద్యుడు కావాలంటే ఎంతో కష్టపడి చదువుకొని, ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తను సమపాధించిన జ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండవలసిందిగా కోరారు.ములుగు జిల్లా గిరిజన జిల్లా అని ఇలాంటి వారి పట్ల వైద్యులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సూపరింటెండెంట్ విజయభాస్కర్, గణేష్, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్రావు, డిపి ఏమో సాంబయ్య, సంపత్, భాస్కర్, సాంబయ్య, మొదలగు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీల సాగు భూమికి హక్కు పత్రాలు కల్పించాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కలసిన జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి




**నూగూర్ వెంకటాపురం జూలై 02(జనం సాక్షి ):-**షెడ్యూల్డ్ ఏరియాలో రాజ్యాంగ బద్ధమైన ఆదివాసి సాగు చేస్తున్న భూమికి హక్కు పత్రాలు కల్పించాలని,గొండ్వాన సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోని ట్రైబల్ చట్టాలు అమలుకు నోచుకోవడం లేవని పూనెం సాయి వివరించారు.వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామ పరిధిలో గల కొమరం భీం కాలని ఆదివాసులు గత కొన్ని సంవత్సరాలుగా కొంత ప్రభుత్వ భూమిని చెట్టుచేమ కొట్టుకొని సదును చేస్తున్నట్టే అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై నాన్ ట్రైబల్ కి దారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వెంకటాపురం మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న ఏ అధికారి కూడా స్పందించడం లేదు కానీ ఆదివాసి కొంత భూమిని సాగు చేస్తున్నట్టే గిరిజనేతరులు అధికారులు అడ్డుపడుతున్నారని తెలిపారు.సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అధికారం కలిగిన ఐటీడీఏ లను రాజకీయ జోక్యం లేకుండా అది ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా బలోపేతం చేయాలన్నారు.కొమరం భీం కాలని ఆదివాసి భూ సమస్య పైన సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ అధికారి చిత్రా మిశ్రా ఈ సమస్య త్వరలో పరిష్కారానికి ఐటీడీఏ నుండి అధికారులని నియమిస్తామని పూర్తి విచారణ చేపడమని తెలిపారు,కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుంది

### జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**ములుగు ప్రతినిధి,జులై 01(జనంసాక్షి).** కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 23.09.2023 తేదీన గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 331/ 2023 ద్వారా జారీ చేసియున్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడానికి శాయంపేట మండలం లోని కొన్ని గ్రామాలు అభ్యంతరాలు తెలపడం తో మండల ఏర్పాటు ఆలస్యం అవుతుందని, అదేవిధంగా ములుగు మున్సిపాలిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేస్తూ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఉందని అయన తెలిపారు.ఈ సమస్యల పై ఉన్నత అధికారుల దృష్టికి, స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.